
Certified Mutual Fund Distributor & Financial Consultant

RAMESH MAGULURI
Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
అక్టోబర్ : 24 గురువారం సంపుటి : 28 సంచిక : 253

## రూ.1.5 లక్షల సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేపించిన ఎరిక్షన్ బాబు



### - 5 ఏళ్ల కాలంలో త్రిపురాంతకం రోడ్డుకు తట్ట మట్టి వేయలేని వైసీపీ ప్రభుత్వం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 23): పట్టణంలో గుంతలమయమైన త్రిపురాంతకం రోడ్డుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, సొంత నిధులతో మరమ్మతులను చేయించారు.త్వరలోనే రోడ్డు వేయించేందుకు కృషి చేస్తామని, ప్రజల అవసరాలను తీర్చేందుకే అధిక ప్రాధా న్యత ఇస్తామని తెలిపారు.ఈ రోడ్డు ద్వారా ప్రయాణిస్తున్న వేలాది వాహనదారులకు ఉపశమనం

2 లో

## అర్ధరాత్రి అక్రమ రేషన్ పై మెరుపు దాడి



### - బియ్యం వాహనాన్ని వెంటాడి పట్టుకున్న సబ్ కలెక్టర్

(అగ్ని ప్రతినిధి, మార్కాపురం) అర్ధరాత్రి సమయం 12.30 గంటలు. మార్కాపురం నుండి నంద్యాల వెళ్ళే రహదారి నిర్మానుష్యంగా ఉంది.ఉన్నట్లుండి ఒక లారీ వేగంగా కంభం వైపు పరుగులు తీస్తోంది. దాని వెంటే ఒక ప్రభుత్వ వాహనం వెంటాడుతోంది. ఇదంతా ఏదో సినిమా లో సీన్ లా ఉంది అనుకుంటున్నారా..? ...జరిగిన సంఘటన ఏంటంటే... అక్రమ రేషన్ బియ్యం తో ఒక లారీ నంద్యాల వైపు వెళుతుంది.పక్కా సమాచారంతో

2 లో

## రక్త దానం తో ప్రాణ దానం



### - టీడీపీ నేత కందుల రామిరెడ్డి

అగ్ని న్యూస్, మార్కాపురం (అక్టోబర్ 23): రక్త దానం చేయడం అంటే మరొకరికి ప్రాణ దానం చేయడం అని టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి అన్నారు. బుధవారం పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ప్రతి వ్యక్తి రక్తదానం చేసి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని కోరారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

2 లో

## టిడ్కో చైర్మన్ అజయ్ ని సత్కరించిన కరివెన సత్రం ప్రతినిధులు



(అగ్ని ప్రతినిధి,విజయవాడ)ఎపి టౌన్ షిప్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టిడ్కో) చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వేములపాటి అజయ్ ని కరివెన బ్రాహ్మణ సత్రం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

2 లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth
24 గురువారం , అక్టోబర్ 2024

## రూ.1.5 లక్షల సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు చేపించిన ఎరిక్షన్ బాబు

మొదటి పేజీ తరువాయి

లభించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వారం రోజుల క్రింద ఆ రోడ్డు వైపు పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని రోడ్డు పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం 5 ఏళ్ల కాలంలో త్రిపురాంతకం రోడ్డుకు తట్ట మట్టి కూడా వేయలేదన్నారు.తాము వెంటనే స్పందించి 1.5 లక్షల రూపాయలు తన సొంత నిధులతో మరమ్మతులు చేపట్టారు. టీడీపీ నాయకులు దగ్గర ఉండి మరి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. దీంతో పట్టణ ప్రజలు ఎరిక్షన్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ రేషన్ పై మెరుపు దాడి

మొదటి పేజీ తరువాయి

మార్కాపురం సబ్‌కలెక్టర్ త్రివినాగ్ తన సిబ్బందితో కలిసి తన వాహనంలో ఆ లారీని వెంటాడారు. కంభం సమీపంలో ఆ లారీని అదుపులోకి తీసుకున్నారు. మూడు టన్నుల కు పైగా అక్రమముగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సబ్ కలెక్టర్ పట్టుకున్నారు. పక్కా గా వచ్చిన సమాచారం మేరకు ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం నియోజకవర్గం పరిది లోని కుంట వద్ద నుండి తమిళనాడు రాష్ట్రం బంగారుపేట కు అక్రమముగా తరలిస్తున్న మూడు టన్నుల పై చిలుకు రేషన్ బియ్యంగా గుర్తించారు. సబ్ కలెక్టర్ త్రివినాగ్ తో పాటు బేస్తవారిపేట ఏం ఆర్ ఓ జితేంద్ర కూడా ఈ దాడులలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ అక్రమ బియ్యం రవాణా చేస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ దాడీ లో కంభం మండల వి ఆర్వో లు పీర్ సా, వెంకటేశ్వర్లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడ్కో చైర్మన్ అజయ్ ని సత్కరించిన కరివెన సత్రం ప్రతినిధులు

మొదటి పేజీ తరువాయి

బుదవారం ఎన్టీఆర్ పరిపాలన భవనంలోని టిడ్కో చైర్మన్ ఛాంబర్ లో కరివెన సత్రం కోశాధికారి గోపాలుని హరిహర రావు, సహాయ కార్యదర్శి కాళంరాజు రామకృష్ణ, వర్కింగ్ కమిటీ సభ్యులు పెద్దిబొట్ల కాశీ విశ్వనాథం లు మర్యాద పూర్వకంగాకలిశారు. నూతనంగా టిడ్కో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా దుశ్శాలువ, పుష్పగుచ్చం, మెమెంటో అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. కరివెన సత్రాల నిర్వహణ గురించి ఆయనకు వివరించారు.

## రక్త దానం తో ప్రాణ దానం

మొదటి పేజీ తరువాయి

ఆదేశాల మేరకు మార్కాపురం సర్కిల్ పరిధిలో టీటీడీ కల్యాణ మండపంలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించామని సిఐ సుబ్బారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజలు, స్వచ్ఛందంగా ఉత్సాహంగా ముందుకు వచ్చారు మ.82 మంది రక్తదానం చేసారని సిఐ సుబ్బారావు తెలిపారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా  రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానంచేయాలని, వారు చేసే ఈ రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందని పట్టణ ఎస్ఐ సైదు బాబు అన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, ప్రజలకు పోలీస్ అధికారులు ఫ్రూట్ జ్యూస్, బిస్కెట్లను అందజేసారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బంది,విద్యార్థులు, ప్రజలను అధికారులు అభినందించి, సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ రక్తదాన శిబిరంలో మార్కాపురం సర్కిల్ సీఐ సుబ్బారావు, డాక్టర్ గణేష్, ఎస్సైలు సైదుబాబు, అంకమ్మరావు, శిక్షణ ఎస్ఐ రాజమోహన్ రావు, టిడిపి నాయకులు పరమేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్లు,రమణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై నిలిచిన నీరు - ఇబ్బందులలో ప్రజలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 23): పట్టణం లోని నల్ల బండ బజార్ అక్షర స్కూలు వద్ద రోడ్డు పై వర్షపు నీరు నిలిచి ప్రజలు, పాఠశాలకు వెళ్ళే విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత వారం రోజులుగా నీరు రోడ్డు పై నిలిచి ఉండటం వలన రోగాల బారి పడే అవకాశాలు ఉన్నాయి. అక్కడే ఓ ప్రైవేట్ పాఠశాల కూడా కలదు. దీనిపై నగర పంచాయతీ అదికారులు, వార్డ్ శానిటేషన్ అదికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలు పాటించాలి





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (అక్టోబర్ 23): అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సర్పంచ్  రామావత్ అరుణ భాయ్ తెలిపారు. యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ పరిధిలో ఉన్న 13 అంగన్వాడి సెంటర్ల లోని అంగన్వాడి  టీచర్లు, హాస్పిటల్స్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తో పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం పంచాయితీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రామావత్ అరుణ భాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని అంగన్వాడీ సెంటర్ల లో పరిశుభ్రత పాటిస్తూ, సీజనల్ వ్యాధుల పట్ల, అవగాహన కలిగి ఉండి, సెంటర్ల లో శానిటేషన్, విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, పిల్లలకు ఇచ్చేటు వంటి మెనూలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అంగన్వాడి సెంటర్లలో టీచర్లు పిల్లలకు సరైన భోజనాన్ని, సెంటర్లలో ఇచ్చే కోడిగుడ్లు, సరిగ్గా ఉడికించిన తర్వాతనే విద్యార్థులకు పౌష్టికాహారంగా అందివ్వాలని, సెంటర్లు సరైన సమయానికి సమయపాలన పాటిస్తూ అందరు విద్యార్థులు, సెంటర్ కు హాజరయ్యే లాగున తగని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన సమయంలో సచివాలయ సిబ్బంది సలహాలు గాని తీసుకోవాలని, త్రాగే నీటిని తగిన విధంగా క్లోరినేషన్ చేయించి చూసుకోవాలని తెలియజేశారు. పంచాయతీ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు సెంటర్లని శానిటేషన్ చేయించాలని, సెంటర్ల దగ్గర ఇంకుడు గుంతలు ఉంటే వాటిని శుభ్రం చేపిస్తూ అవసరమైన సమయంలో పంచాయతీ సిబ్బందిని ఉపయోగించుకొని సెంటర్లో ఎప్పుడు శుభ్రంగా ఉండేలాగా చూసుకోవాలని తెలియజేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి




**- సీఐ సురేష్**

అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 23): పోలీస్ స్టేషన్ ఆవరణలో అక్టోబర్ 25 వ తేదిన శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని యువకులను గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ విజ్ఞప్తి చేశారు. పోలీసుల అమరవీరుల సంస్కరణ దినోత్సవం పురస్కరించుకొని ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమై ఇబ్బందులు పడే వారిని దృష్టిలో ఉంచుకొని యువకులు రక్తదానం చేసి ప్రాణ దాతలు కావాలని సీఐ సురేష్ యువతకు సూచించారు. రక్తదానం చేయాలనుకునే వారు గిద్దలూరు పోలీస్ స్టేషన్ లో మీ పేరు నమోదు చేసుకోవాలని కోరారు.

## అనుమానాస్పద స్థితిలో ఇల్లు దగ్ధం



అగ్ని న్యూస్,పొదిలి(అక్టోబర్ 23) : పొదిలి పట్టణం లోని పిచ్చిరెడ్డి తోటలో ఓ ఇల్లు అనుమానాస్పద స్థితిలో దగ్ధం అయింది. ఇంట్లో నుండి ఉన్నట్లుండి మంటలు చెలరేగాయి. ఇంట్లో ఎవరు లేని సమయంలో సంఘటన జరిగింది. ఇంటికి సంబంధించిన వాళ్ళు దసరా సెలవులకు ఒంగోలు వెళ్లడంతో కుటుంబానికి ప్రమాదం తప్పిపోయింది. ఇంట్లో వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. కాగా కావాలనే ఇల్లు దగ్ధం చేసి ఇంట్లో ఉన్న ఆరు సవర్ల బంగారం, యాభై వేల రూపాయలు నగదు దోచుకెళ్ళారని కుటుంబ సభ్యులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు.



## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి

**- ఎస్ఐ బ్రహ్మనాయుడు**

అగ్ని న్యూస్,తర్లుపాడు(అక్టోబర్ 23) : కొందరు కేటుగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతూ సైబర్ నేరాలు చేస్తున్నారని తర్లుపాడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బ్రహ్మనాయుడు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కమిషన్ పేరుతో కొన్ని అనుబంధ సంస్థల అధికారులమని కాల్స్ చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరాలకు గురికాకుండా ఉండవచ్చని అన్నారు. కొందరు కేటుగాళ్లు ఫేక్ వెబ్సైట్లు, ఐడి కార్డులు, సోషల్ మీడియా గ్రూపులు సృష్టించి వ్యక్తుల యొక్క పర్సనల్ డేటాను వారి బ్యాంకు వివరాలను సేకరించి మేము ఫలానా సంస్థల అధికారులమని ఫోన్ చేసి మీరు పలానా తప్పు చేశారని కేసు నమోదు చేస్తామని బెదిరింపులకు గురిచేసి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేస్తారు ఇలాంటి కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లయితే వారి భారినుండి రక్షణ పొందవచ్చని, అన్నారు. ముందుగా మనకు వచ్చిన సమాచారం నిజమైనదా కాదా అని నిర్ధారించుకొన్న తర్వాత అది ఫేక్ అని తెలిస్తే తర్లుపాడు పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని కోరారు. మండల పరిధిలో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి వారి సమాచారాన్ని పోలీస్ శాఖకు ఇవ్వాలని తెలిపారు. సమాజంలో తిరిగే మోసపూరితమైన వ్యక్తులను గుర్తించి వారు చేసే మోసాలు కుట్రలను ఎదిరించే బాధ్యత ప్రజలందరిపై ఉందని, ఇలాంటి సైబర్ నేరాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.






## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి




### - ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్

అగ్ని న్యూస్,కొమరోలు (అక్టోబర్ 23): జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కొందరు కేటుగాళ్లు ఆన్లైన్ మోసాలకు పాల్పడుతూ సైబర్ నేరాలు చేస్తున్నారని కొమరోలు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ కమిషన్ పేరుతో కొన్ని అనుబంధ సంస్థల అధికారులమని కాల్స్ చేసే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా వ్యవహరిస్తే సైబర్ నేరాలకు గురికాకుండా ఉండవచ్చని అన్నారు.కొందరు కేటుగాళ్లు ఫేక్ వెబ్సైట్లు ఐడి కార్డులు, సోషల్ మీడియా గ్రూపులు సృష్టించి వ్యక్తుల యొక్క పర్సనల్ డేటాను వారి బ్యాంకు వివరాలను సేకరించి మేము ఫలానా సంస్థల అధికారులమని ఫోన్ చేసి మీరు పలానా తప్పు చేశారని కేసు నమోదు చేస్తామని బెదిరింపులకు గురిచేసి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయాలని డిమాండ్ చేస్తారు. ఇలాంటి కేటుగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లయితే వారి భారి నుండి రక్షణ పొందచ్చని, అన్నారు .ముందుగా మనకు వచ్చిన సమాచారం నిజమైనదా కాదా అని నిర్ధారించుకొన్న తర్వాత అది ఫేక్ అని తెలిస్తే కొమరోలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలనీ తెలిపారు.




## కరివెన సత్రాల నిర్వహణ సలహాదారులుగా టియన్ జగన్

అగ్ని న్యూస్,మార్కాపురం(అక్టోబర్ 23) : మార్కాపురం పట్టణానికి చెందిన తంగిరాల నాగ జగన్నాథ్ ను,కరివెన సత్రాల నిర్వహణ సలహాదారులుగా నియమించారు. ఈ మేరకు బుధవారం సత్రాల కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు గా గుర్తింపు పొందిన జగన్,కరివెన సత్రాల నిర్వహణ వ్యవహారాల్లో సలహాదారులుగా గుర్తింపు పొందాలని ఆయన అభిమానులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మార్కాపురం బ్రాహ్మణులు జగన్ నాధ్ కి శుభాకాంక్షలు తెలిపారు. తన పట్ల విశ్వాసం ఉంచి, తనను మెయింటెనెన్స్ సలహాదారులుగా నియమించిన కరివెన సత్రం కమిటీ సభ్యులకు టియన్ జగన్ ధన్యవాదాలు తెలిపారు. అఖిల భారతీయ బ్రాహ్మణ కరివెన నిత్యాన్నదాన సత్రం శ్రీశైలం హెడ్ ఆఫీస్ తో, దేశం లో 12 ప్రాంతాల్లో సత్రాలను నిర్వహిస్తుంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :



## రవణమ్మ ముదిరాజ్ కు మహాత్మా గాంధీ గ్లోబల్ శాంతి సేవారత్న పురస్కారం

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(అక్టోబర్23):యర్రగొండపాలెంకు చెందిన రవణమ్మ ముదిరాజ్ ను మహాత్మా గాంధీ గ్లోబల్ శాంతి సేవారత్న పురస్కారం వరించింది. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం బొగ్గులకుంట లోని తెలంగాణ సారస్వతి పరిషత్ ఆడిటోరియంలో మహాత్మా గాంధీ జయంతి అంతర్జాతీయ అహింసా దినోత్సవం ముగింపు ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, మాజీ ఎంపీ డాక్టర్ బండ ప్రకాష్, ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ గుప్తా, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి చంద్రకుమార్, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ లు రవణమ్మ ముదిరాజ్ కు సేవా రత్న అవార్డును అందజేశారు. అనంతరం రవణమ్మ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ వారు తెలుగు రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ కు చెందిన నన్ను నా సేవలను గుర్తించి నాకు మహాత్మా గాంధీ గ్లోబల్ శాంతి సేవారత్న అవార్డును ఇవ్వడం చాలా సంతోషకరమని ఈ అవార్డు నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. శాంతి మతసామరస్యానికి ప్రతీకలైన మన రెండు తెలుగు రాష్ట్రాలు మనందరికీ ఆదర్శమని విద్యార్థి దశ నుండి విద్యార్థులు యువకులు శాంతి మార్గంలో నడిచి సమైక్యత అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. హింసా మార్గం ద్వారా జీవితంలో ఏమీ సాధించలేమని కుల మతాలకు అతీతంగా ఐక్యంగా శాంతియుత జీవనం సాగిస్తూ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి లో భాగస్వాములు కావాలన్నారు.గాంధీ పయనించిన శాంతి, అహింస సద్భావన వంటి అంశాలను అనుసరిస్తే సమాజం అన్ని రంగాల్లో పురోగామి దశగా వెలుగొందుతుందని స్వాతంత్ర్య సమర ఉద్యమంలో మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు త్యాగాలపై నేటి యువత విద్యార్థులు అధ్యయనం చేసి దేశాభివృద్ధికి పాటుపడాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా న్యాయవాది డి ఎల్ పాండు, పి ఉజ్వల్ చందర్, డాక్టర్ రవితేజ, విద్యావేత్త సాదుల మధుసూదన్ ముదిరాజ్ బత్తుల హేమంత్ ఢిల్లీ శివకుమార్, ఎన్సిసి విద్యార్థినీ విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మలాపురం, చిన్న గుడిపాడు లో పొలం పిలుస్తుంది కార్యక్రమం



అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 23): దోర్నాల మండలం లోని పెద్ద బొమ్మలాపురం, చిన్నగుడిపాడు గ్రామలలో వ్యవసాయ శాఖ వారు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం లో భాగంగా ద్రవ జీవామృతం తయారు చేపించడం జరిగింది. ఈ ద్రవ జీవామృతం పైరు కు ఎరువులు గా ఉపయోగం ఉంటుంది. అలాగే పై పాటు గా పంట పై పిచికారీ చేసుకోవచ్చు. ఇది రసాయన ఎరువులు లకు బదులు గా ఇది వాడుకోవచ్చు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రబీ 2024 కు సంబంధించిన ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం గురించి రైతులకు వివరించడం జరిగింది. ప్రధానంగా రబీ కాలంలో లో 6 పంటలకు రైతులు భీమా చేసుకోవచ్చు. శనగ, మినుము, జొన్న, మిరప, మొక్కజొన్న, వరి ఈ పంటలకు భీమా చేసుకోవచ్చు. అన్ని పంటలకు డిసెంబర్ 15 చివరి తేదీ కాబట్టి రైతులు తప్పనిసరిగా ఈ పథకం ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎం.ఏ.ఏ.ఓ వెంకటేశ్వర్లు, వి. హెచ్. ఏ నీలానాయక్, వి. ఏ. ఏ హరిజన నాయక్, ఏ. పి. సి. న్. ఫ్.సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## అమాని గుడిపాడు, వాదంపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 23): మండలంలోని అమానిగుడిపాడు, వాదంపల్లి గ్రామాల్లోని రైతు సేవ కేంద్రం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామ రైతులతో కలిసి మిరప,ప్రత్తి,కంది, ఆముదం పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేష రెడ్డి మాట్లాడుతూ ప్రత్తి పంట అధిక తేమ వలన మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించే స్థితిలో ఉండవు, కావున ఇటువంటి పరిస్థితిలో మొక్కలు ఎర్రబడటం,వడలి పోవడం, ఎండిపోవడం జరుగుతున్నదని కావున దీని నివారణకు 20 గ్రాములు యూరియా లేదా 20 గ్రాముల పొటాషియం నైట్రేట్ మరియు 10 గ్రాములు మెగ్నీషియం సల్ఫేట్ తో లీటర్ నీటి కలిపి 5 నుండి 7 రోజులు రెండు– మూడుసార్లు పిచికారి చేయవలెనని తెలియజేశారు. అదే విధంగా అధిక తేమ వల్ల కంది పైరు లో ఎండు తెగులు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించవలెనని వివరించారు. ఉద్యాన శాఖ అధికారి పి.ఆదిరెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీపై తైవాన్స్ స్ప్రేయర్లు, పవర్ విడర్లు అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రంలో సంప్రదించవలసిందిగా తెలియజేశారు. మిరప పంటలో అధిక తేమ వల్ల వేరు కుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉన్నందున రైతులు మూడు గ్రాములు కాపర్ ఆక్సీక్లోరైడ్ మరియు ఒక గ్రాము ప్లాంటోమైసిన్ లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు దగ్గర పోసి తెగులు నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.వి శేషారెడ్డి, ఉద్యాన శాఖ అధికారి పి. ఆది రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎల్.మాల్యాద్రి రెడ్డి, డి. దనేశ్వర్ నాయక్ రైతు సేవ కేంద్రం సిబ్బంది సి హెచ్ వివేక్ శిశిర,టి.రంగ నాయకులు, ఆయా గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు పద్ధతులు మార్చుకోవాలి - ఎస్సై చౌడయ్య




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 23): తప్పు చేయకూడదని తప్పు చేసిన వారు మరలా తప్పు చేయకుండా తమ పద్ధతులు మార్చుకోవాలని ఎర్రగొండపాలెం ఎస్సై చౌడయ్య హెచ్చరించారు. పట్టణంలోని పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు ఆయన బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు తప్పులు చేయడం వల్లనే రౌడీషీటర్లు గా ముద్ర వేసుకున్నారని అదే కుటుంబ సభ్యులతో సక్రమంగా మెలిగితే మీపై రౌడీషీటర్ ముద్ర తొలగి ఉండేది కదా అంటూ ఆయన అన్నారు. క్షణికావేశంలో మీరు చేసిన తప్పుల వల్లే మీరు ఇబ్బందులు పడుతున్నారని అందుకు మీ కుటుంబ సభ్యులు సైతం మీపై వేసిన రౌడీ షీటర్ ముద్ర పై ఇబ్బందులు పడుతున్నారని ఆ విషయాన్ని గుర్తుంచు కోవాలన్నారు. భవిష్యత్తులో ఏ ఒక్కరైనా కూడా తప్పు చేసేముందు తమ కుటుంబ సభ్యులను గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులు తగిన చర్యలు చేపడతారని తప్పులకు పాల్పడేవారు ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. అనంతరం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.

## ప్రత్తి పంటలో మెలకువలపై రైతులకు అవగాహన




అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 23): మండలం లోని ఇడుపూరు, బోడపాడు గ్రామాలలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్తి, కంది, పొగాకు పంట పొలాలను ఏ.డీ.ఏ బాలాజీ నాయక్ పరిశీలించారు. ప్రస్తుతం తేమ పరిస్థితుల దృష్ట్యా ప్రత్తిలో వేరు తెగులు, ఎండు తగులు రాకుండా లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ తో పిచికారీ చేయాలని, మొక్కలు త్వరగా కోలుకోవడానికి 19. 19.19 లను పిచికారీ చేయాలని రైతులకు తెలిపారు. ప్రస్తుతం రబీ సీజన్ కు సంబంధిచి రైతులకు శనగ విత్తనాలను రాయితీపై అందజేయడం జరుగుతుందని, శనగ పైరు వేసే రైతులు రైతు సేవా కేంద్రాల యందు బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇడుపూరు సర్పంచ్ వెన్న మహేశ్వరి సుబ్బారెడ్డి, దరిమడుగు సర్పంచ్ బట్టగిరి గౌతమి గోపాల్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి , వీఆర్వో పోతులూరి రెడ్డి ,వీ.హెచ్.ఏ సాయిరాం , వీ.ఏ.ఏ పావనేశ్వరి బోడపాడు నాయకులు శేఖర్ ,ఇడుపూరు, బోడపాడు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన 139 కులాల జేఏసీ




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 23): 139 కులాల జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు పరదేశి రాజశేఖర్ ఆధ్వర్యంలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన రాచర్ల మండల తహసిల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో, పూలమాలతో సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి ఒబిలి బోయిన వెంకటయ్య మాట్లాడుతూ రాచర్ల మండలంలోని గ్రామాలలో రీ సర్వేలో జరిగిన అవకతవకల గురించి తహసిల్దార్ కు తెలిపారు. తహసిల్దార్ సానుకూలంగా స్పందించి పరిష్కారం చేస్తానని అన్నారు. తర్వాత కొత్తగా బాధ్యతలు చేపట్టిన రాచర్ల మండల ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పూలమాలతో సన్మానించడం జరిగింది. ఒబిలి బోయిన వెంకటయ్య మాట్లాడుతూ ఎవరైనా మీ దగ్గరికి సమస్యలతో వచ్చినప్పుడు సామరస్యంగా పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నామని అన్నారు. ఎస్సై పరిష్కారం చేస్తానని సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగాల బాలయ్య యాదవ్, బీసీ నాయకులు కోటి లింగాచారి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు యాదవ్, జేఏసీ ప్రధాన కార్యదర్శి బి ఓబులేష్, జేఏసీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎన్.రాజయ్య,బీసీ సంఘ నాయకులు ఏం ఉమా మహేశ్వర్, జేఏసీ ఉపాధ్యక్షులు నంద్యాల ఈశ్వరయ్య యాదవ్, రాచర్ల మండల నాయకులు సోమవరపు ఆరోగ్యం 139 కులాల నాయకులు జఫ్ఫుల్ల ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# గిద్దలూరు లో విరిగిన రాచర్ల రైల్ గేటు




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 23):రాచర్ల గేటు సమీపంలో రైల్వే గేటును వాహనం ఢీకొనడంతో రైల్వే గేటుకు,సిగ్నల్స్ వ్యవస్థకు ఇబ్బంది కలిగి రైల్వే గేటు మధ్యాహ్నం ఒక్కసారిగా పడింది.రెండు గంటలపాటు ప్రజలకు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పాములపల్లి గేటు నుండి వాహన దారులను రైల్వే శాఖ అధికారులు మళ్ళించారు. విరిగిన రైల్వే గేటుకు రైల్వే శాఖ వారు మరమ్మత్తులు నిర్వహించారు.ఏది ఏమైనా రాచర్ల గేటు దాటాలంటే ఒక యుద్ధం చేయాల్సిందే అని గిద్దలూరు పట్టణ ప్రజలు భయపడుతున్నారు.

# ఆరోగ్యంగా ఉన్నపుడే విద్యపై దృష్టి సారించ గలుగుతారు



## - యంఇఓ లు ఆంజనేయులు, మల్లూనాయక్

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (అక్టోబర్ 23): ఆరోగ్యంగా ఉన్నపుడే విద్యపై దృష్టి సారించగలుగుతారని యంఇఓ లు ఆంజనేయులు, మల్లూనాయక్ లు తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో హాండ్ వాష్ డే వారోత్సవాల్లో భాగంగా బుధవారం చేతుల పరిశుభ్రత కార్యక్రమం చక్కగా నిర్వహించినట్లు యంఇఓ శ్రీ ఆంజనేయులు తెలిపారు. ఎపిటిడబ్ల్యుఆర్ఎస్ బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి యం ఈ ఓ ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించటం ప్రధమ కర్తవ్యమని తెలిపారు.ముఖ్యంగా హాస్టల్ విద్యార్థులకు అంటు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు తినే ముందు ,బహిర్భూమికి వెళ్లి వచ్చిన తర్వాత తప్పనిసరిగా చేతులు కడుగుకునేటట్లు తర్ఫీదు నివ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈనెల 15 వ తేదీ నుంచి చేతుల పరిశుభ్రత వారోత్సవాలు నిర్వహించ నున్నట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు.ముఖ్య అతిధిగా హాజరైన మరో యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ పాఠశాలలో పరిశుభ్రత తో పాటు ఇంటివద్ద కూడా తగు జాగ్రత్తలు వుండేటట్లు తర్ఫీదు నివ్వాలని తెలిపారు.ఏదో ఒకరోజు మొక్కుబడిగా కార్యక్రమం నిర్వహించామని కాకుండా నిత్యం జాగ్రత్తలు పాటించే వారిగా తయారు చేయాలన్నారు. పాఠశాలల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలన్నారు.పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమనే నానుడి నిజం చేయాలని ప్రతీ ఒక్కరూ చేతుల పరిశుభ్రత , శారీరక పరిశుభ్రతగా వుండాలని పిలుపునిచ్చారు. మండలంలో అన్ని పాఠశాలల్లో స్వచ్ఛత, పరిశుభ్రతా కార్యక్రమంలో ఉద్యమస్ఫూర్తితో నిర్వహించారనీ యంఇఓ లు ఉపాధ్యాయులను, హ్యాండ్ వాషింగ్ కిట్లు అందజేసిన డెట్టాల్ బనీగా ఎన్ జి ఓ ప్రతినిధి లక్ష్మి ని అభినందించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బేతం బాబు, శ్రీను నాయక్, అనితా బాయి ,కోటి పాల్గొన్నారు.



# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు




అగ్ని న్యూస్,గిద్దలూరు (అక్టోబర్ 23): వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని సీఐ సురేష్ హెచ్చరించారు. పట్టణం లోని సీఐ సురేష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సెంటర్లో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలనీ,మద్యం సేవించి వాహనం నడిపిన వారికి పదివేల రూపాయలు జరిమానా విధించబడునని వాహనదారులను గిద్దలూరు సీఐ హెచ్చరించారు. మైనర్ బాలులకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులు రోడ్లమీదకి పంపితే వారిపై కఠిన చర్యలు విధించబడుననీ అంతేకాక ద్విచక్ర వాహన దారులు మాడిఫై చేసిన సైలెన్సర్లు బిగించి నడిపిన వారికి పదివేల రూపాయలు జరిమానా విధించబడును అని హెచ్చరించారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్




అగ్ని న్యూస్,పెద్ద దోర్నాల (అక్టోబర్ 23): తహసిల్దార్ కార్యాలయాన్ని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయం లోని పలు రికార్డులను పరిశీలించిన సబ్ కలెక్టర్ వెంకట త్రివినాద్, అనంతరం తహసిల్దార్ కిన్నెర శాంతిని మండల పరిధిలోని పలు అంశాలపై చర్చించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దదోర్నాల మండల తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించి మండల పరిధిలోని రెవెన్యూ శాఖ పరిధిలోని అన్ని పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచనలుసలహాలు తెలియజేశారు. తహసిల్దార్ కార్యాలయానికి పనుల నిమిత్తం వచ్చిన వారు ఏ పనుల నిమిత్తం వచ్చారో అని ఆరా తీశారు. బలిజపల్లి గిరిజనవాసి తన పొలం వేరొకరు కబ్జా చేసి తనను పొలంలోనికి రానివ్వకుండా అడ్డుకుంటున్నారని సబ్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ దృష్టికి తీసుకొని రావటంతో తహసిల్దార్ కిన్నెర శాంతికి వెంటనే వీఆర్వోను సర్వేయర్ను పొలం వద్దకు పంపించి తగిన నివేదిక తనకు అందజేయాల్సిందిగా తెలియజేశారు.రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.డివిజన్ పరిధిలోని 13 మండలాలలో ప్రతినెల ఒకరిని వారి పనితీరును బట్టి ఉత్తమ తహసిల్దార్ ఎంపిక చేయడం జరుగుతుందని అందులో భాగంగానే నేడు పెద్ద దోర్నాల తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేయడం జరిగిందని మీడియాకు తెలియజేశారు.

# ఎలక్ట్రికల్ ఏఈ గా ఏరువ నాగేంద్ర రెడ్డి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (అక్టోబర్ 23):మండల నూతన ఎలక్ట్రికల్ ఏ ఈ గా ఏరువా నాగేంద్ర రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జీ.వి.సత్యనారాయణ, వై.డి.పాడు యం పి టి సి పాపిరెడ్డి, తెలుగుదేశం నాయకులు కోలగట్ల సత్యనారాయణ రెడ్డి, నాగార్జున రెడ్డి, వెంకట నారాయణ రెడ్డి లు ఏఈ. నాగేంద్ర రెడ్డి ని సన్మానించారు. అనంతరం మండలంలోని రైతులు కరెంటు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు అని తెలియజేయగా ఏ ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# శిక్షణ ఎస్ఐ రాజమోహన్ కు వీడ్కోలు



అగ్ని న్యూస్,మార్కాపురం (అక్టోబర్ 23): పట్టణ శిక్షణ ఎస్సై గా రెండు నెలల పాటు సమర్ధ వంతంగా విధులు నిర్వర్తించిన రాజమోహన్, బుధవారం శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా పోలీసులు ఘనంగా సత్కరించారు.సీఐ సుబ్బారావు, ఎస్సైలు సైదు బాబు, అంకమ్మరావు సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

V GROW DEVELOPERS

సిరి క్షేత్రం



తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి.. అత్యధిక ఆదాయం...

60 ఎకరాల విస్తీర్ణంలో

గజం కేవలం 746/- రూపాయిలు మాత్రమే

మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్

మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.

కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ, దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ

ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా

ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం



A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur

# KITS



A.KRISHNA CHAITANYA
Sec & Correspondent

KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI

| Course | Seats |
|---|---|
| **B.TECH** | |
| CSE | - 180 |
| ECE | - 90 |
| AI&ML (Artificial Intelligence & Machine Learning) | - 60 |
| CSE-AI (Artificial Intelligence) | - 60 |
| Civil | - 30 |
| **M.TECH** | |
| VLSI & EMBEDDED SYSTEMS | - 18 |
| **MBA** | - 60 |

100% PLACEMENTS

EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM

Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam

మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999



Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)